క్లుప్తంగా

ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

డోర్నకల్: మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణభాను కోరారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. మోడల్ స్కూల్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులో మొదటి సంవత్సరం ప్రవేశానికి విద్యార్థులు ఈనెల 25వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆన్‌లైన్ మోడల్ స్కూల్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

నేడే పోలీస్ గ్రీవెన్స్ డే

దంతాలపల్లి: నేడు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డేను డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు సీఐ సత్యనారాయణ మంగళవారం తెలిపారు.

1001 రకం వరి విత్తనాలు ఆపేయాలి

కొత్తగూడ: ఎంటీయూ1001 రకం వరి విత్తనాలు అమ్మకాలు ఆపేయాలని జాయింట్ కలెక్టర్ డేవిడ్, జిల్లా వ్యవసాయాధికారి ఛత్రునాయక్ గార్ల ఉత్తర్వుల మేరకు మండల వ్యవసాయాధికారి మంగళవారం వ్యాపారులకు నోటీసులు జారీ చేశారు. గత ఖరీఫ్ లెక్కల ప్రకారం జిల్లాలో 80శాతం వరిధాన్యం 1001(కామన్ గ్రేడ్) కొనుగోలు కేంద్రాలకు వచ్చిందన్నారు. ఈరకం వరి బియ్యం నూర్పిడిలో ఇబ్బందులు ఎదురౌతున్నందున ప్రభుత్వం కొనుగోలు చేయకూడదని నిర్ణయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. విత్తనాలు విక్రయించినట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

మహబూబాబాద్ రూరల్: ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర మహేష్ అన్నారు. మంగళవారం మండలంలోని వేమనూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఆయన పర్యవేక్షించారు. రెండు నెలల వరకు పెండింగ్ వేతనాలు ఇవ్వాల్సి ఉండగా ప్రభుత్వం విడుదల చేయకుండా వేధిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో రమేష్, శృతి, ఉమా, జ్యోతి, రామకోటి, శౌరి, వెంకన్న, సావిత్ర, భద్రి, రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కేసముద్రం: మండలంలోని బిచ్చానాయక్‌తండా జీపీ శివారు రాజీవ్‌నగర్‌తండాలో దుర్గమ్మ పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: వేసవి సెలవుల్లో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై గుర్తింపు రద్దు చేసి చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కేలోత్ సాయికుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల ఎదుట మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గుగులోత్ సూర్య ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, కమిటీ సభ్యులు ప్రవీణ్, వినోద్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాల్లో నలంద విద్యార్థుల ప్రతిభ




మహబూబాబాద్ అర్బన్: కాకతీయ యూనివర్సిటీ ఈనెల 15న 2023 విద్యా సంవత్సరం విడుదల చేసిన డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్ ఫలితాల్లో నలంద విద్యాసంస్థల విద్యార్థులు జీపీఏ ఉత్తీర్ణత శాతం సాధించారని కళాశాల చైర్మన్ నూకల శ్రీరంగారెడ్డి, కరస్పాండెట్ డాక్టర్ డోలి సత్యనారాయణ, డైరెక్టర్ డోలి సాధన మంగళవారం తెలిపారు. బీఎస్సీ మ్యాథ్స్ విభాగంలో కోడి మానస 9.22, చల్లమల్ల జేశ్య 8.94, బీకాం విభాగంలో మారెడి శ్రీకాంత్ 8.08, లోచన్ 8.05, బీజెడ్‌సీ, బీజెడ్జీ విభాగంలో ఎస్.కె.సానియా 8.00, శ్రీరాంశెట్టి ఆకాశ్ 7.89, బీఏ గ్రూప్‌లో సుమయ్య 7.60, మరో 20 మంది డిస్టింక్షన్‌లతోపాటు, అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.

ఖర్చుల వివరాలు చెప్పడం లేదంటూ ఫిర్యాదు

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లో దాతల సహకారంతో ఇటీవల నిర్వహించిన బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనకు గాను, చేసిన ఖర్చు వివరాలను నిర్వాహకులు చెప్పడం లేదని, పైనుంచి లెక్కలు అడిగితే కొందరు వ్యక్తులు తనను బెదిరిస్తున్నారంటూ గ్రామానికి చెందిన వేముల సీతారాంరెడ్డి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- జాతీయ డెంగీ నివారణ దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ

గూడూరు: ప్రతీ ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా చూసుకుంటూ డెంగీ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ యమున అన్నారు. మండలంలోని అయోధ్యపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతీ శుక్రవారం డ్రై డే పాటించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఈఓ లోక్యానాయక్, పీహెచ్ఎన్ కోమల, గణేష్, అరుణ, సర్దార్, శ్రీను, సమ్మక్క, సుమలత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లి గ్రామంలో మంగళవారం జాతీయ డెంగీ నివారణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి సుధీర్ నాయక్ మాట్లాడారు. దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు.

నెల్లికుదురు: చిన్న దోమే కదా అని వదిలేస్తే పెద్ద సమస్యలు వచ్చిపడతాయని, దోమలతో జాగ్రత్తగా ఉండాలని మండల వైద్యాధికారి వంశీకృష్ణ అన్నారు. స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కురవి: మండల కేంద్రంలో కురవి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కురవి ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు విరాజిత, కరుణాకర్, ఏఎన్ఎం నసీమా, ఆశకార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గార్ల: జాతీయ డెంగీ నివారణ దినోత్సవం సందర్భంగా గార్ల సీహెచ్‌సీ, పీహెచ్‌సీ ల ఆధ్వర్యంలో మంగళవారం గార్ల పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను ఉద్దేశించి సీహెచ్‌సీ డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ మాట్లాడారు. ప్రజలు ఇళ్లలో దోమల నివారణకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, రాజ్‌కుమార్ జాదవ్, హెచ్ఎస్‌లు ఇస్మాయిల్ బేగ్, హెచ్ఈఓ శ్రీహరి, బుజ్జమ్మ, పద్మ, ఏఎన్ఎంలు లలిత పాల్గొన్నారు.

తొర్రూరు: స్వీయ రక్షణ చర్యలతోనే దోమలను నివారించగలమని డిప్యూటీ డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్ తెలిపారు. జాతీయ నివారణ డెంగీ దినోత్సవం సందర్భంగా మంగళవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మొదలైన ర్యాలీని డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రారంభించారు. వైద్యాధికారి మీరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.



గూడూరు: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



కురవిలో..



మహబూబాబాద్ రూరల్: కాంబాలపల్లి గ్రామంలో..



గార్లలో..



తొర్రూరు: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



నెల్లికుదురులో...

దేశానికి పట్టుగొమ్మలు తెలంగాణ పల్లెలు

- మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు: బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ పల్లెలు అన్నివిధాల అభివృద్ధి చెందాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సీఎం కేసీఆర్ కప్ క్రీడా పోటీల్లో మంత్రి పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం రూ.20 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల చరిత్రలో తెలంగాణ పల్లెలు దేశానికి పట్టుగొమ్మలుగా మారాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు తూర్పాటి చిన్న అంజయ్య, ఈదురు రాజేశ్వరీ, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్, ఆర్డీఓ రమేష్, వైస్ ఎంపీపీ శ్యామ్ సుందర్‌రెడ్డి, పీఆర్ ఎస్ఈ రఘువీరారెడ్డి, ఈఈ సురేష్, డీసీ ప్రసన్నకుమార్, ఏఈలు సురేష్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి దయాకర్‌రావు

మానవత్వం చాటుకున్న గ్రామస్తులు

- అనాథ వృద్ధుడికి వైద్యం

దంతాలపల్లి: గ్రామ ప్రజలు విరాళాలు వేసుకొని మంగళవారం అనాథ వృద్ధుడికి వైద్యం అందించి మానవత్వం చాటుకున్నారు. వివరాలు.. మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో బింగి సత్తయ్య అనే అనాథ వ్యక్తి కూలి పనులు చేసుకొని జీవనం సాగించేవాడు. కొన్ని రోజుల క్రితం కాలుకి గాయమైంది. పట్టించుకునే వారు లేకపోవడంతో గాయం సెప్టిక్ అయింది. దీంతో బయటకురాలేక ఇబ్బందులు పడుతున్నాడు. కొన్ని రోజుల నుంచి సత్తయ్య బయటకు రాకపోవడంతో, గమనించిన గ్రామప్రజలు ఆయన గురించి ఆరా తీయగా విషయం తెలిసింది. దీనితో గ్రామంలోని కొంత మంది యువకులు గ్రామ ప్రజలను విరాళాలు అడిగి అతనిని దగ్గర ఉండి మానుకోట ఏరియా ఆస్పత్రికి తీసుకు వెళ్లి దగ్గర ఉండి వైద్యం చేయించి మానవత్వం చాటుకున్నారు. ఆస్పత్రికి తీసుకువెళ్లిన వారిలో కారుపోతుల రాము, రాచకొండ రామ్మూర్తి, చిల్లా నిరంజన్, పాక ధర్మయ్య పాల్గొన్నారు.



ఆస్పత్రిలో వృద్ధుడితో గ్రామస్తులు

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

గంగారం: సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి రోటరీ క్లబ్ వారి సహకారంతో అంబులెన్స్ అందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీతక్క మాట్లాడుతూ.. వెనుకబడిన కోమట్లగూడెం గ్రామానికి అంబులెన్స్‌ను అందించిన రోటరీ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ ఇరుకు కోటేశ్వర్‌రావు, వ్యాపారి సైపా సురేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం క్లబ్ ప్రతినిధులను సన్మానించారు. కోమట్లగూడెంకు ఇరుకు కోటేశ్వర్‌రావు, ఓటాయి గ్రామానికి తాళ్ల రాజశేఖర్‌రెడ్డి, వాటర్ ప్లాంట్‌ను అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ తాళ్ల రాజశేఖర్, మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, వజ్జ సారయ్య, ఎంపీపీలు సువర్ణపాక సరోజన జగ్గరావు, బానోత విజయరూప్‌సింగ్, జెడ్పీటీసీ ఈసం రమసురేష్, వైస్ ఎంపీపీ ముడిగె వీరభద్ర పోతయ్య, వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు సుంకర బోయిన మొగిళి, మహిళా అధ్యక్షుడు సుంకరబోయిన మొగిళి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ఈసం నర్సక్క, సర్పంచ్‌లు ఈసం సమ్మయ్య, చింత సారక్క, ఉప సర్పంచ్ దనసరి సారయ్య, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని తిరుమలగండి గ్రామానికి చెందిన తాటి శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే సీతక్క నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.



అంబులెన్స్‌ను అందిస్తున్న క్లబ్ ప్రతినిదులు

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని సాదు తండా గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ఉపాధి హామీ పనులపై 14వ విడత సామాజిక తనిఖీ బృందం సభ్యులు మంగళవారం పరిశీలన చేపట్టారు. ఇందులో భాగంగా 2019 డిసెంబర్ 1నుంచి ఈ ఏడాది మార్చి 31వరకు పథకం కింద చేపట్టిన పనులను, పని ప్రదేశాలను సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తనిఖీ బృందం సభ్యులు ఎస్సార్పీ సురేందర్ బాబు, బీఆర్పీలు సురేష్, మౌనిక, వీఆర్పీలు వైష్ణవి కవిత, కారోబార్ సుమన్, ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్న పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలి

కేసముద్రం: కేసముద్రం రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని నేషనల్ హ్యూమన్‌రైట్స్ అండ్ చైల్డ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆర్గనైజేషన్ జిల్లా కార్యదర్శి సోమారపు శ్రీరాములు అన్నారు. మంగళవారం స్టేషన్ మాస్టర్‌కి వినతి పత్రం అందజేశారు.

క్రైం కార్నర్..

చికిత్స పొందుతున్న కేబుల్ ఆపరేటర్ మృతి

తొర్రూరు రూరల్: విద్యుత్ షాక్ కు గురైన మండలంలోని కేబుల్ ఆపరేటర్ తీవ్ర గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన ఎస్కే జబ్బార్(48) అనే కేబుల్ ఆపరేటర్ ఖానాపురం గ్రామంలో విద్యుత్ స్తంభం ఎక్కి కేబుల్ వైర్ సరి చేస్తున్న క్రమంలో విద్యుత్ వైరు తగిలి షాక్ తగిలింది. దీంతో ఆపరేటర్ స్తంభంపై నుంచి కిందపడ్డాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో తొర్రూరులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వరంగల్‌లోని ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ జబ్బార్ మృతి చెందాడు. మృతుని భార్య ముంతాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అనారోగ్యంతో పీసీ మృతి

మహబూబాబాద్ రూరల్: జిల్లా పోలీసు కార్యాలయంలోని పోలీసు కంట్రోల్ రూం విభాగంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు కానిస్టేబుల్ వై.సాంబశివరావు అలియాస్ శివ (48) అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్, అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డీఎస్పీలు రమణబాబు, రఘు, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు సంతాపం తెలిపారు.

స్థల వివాదంపై సర్వే

డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల గ్రామ పరిధిలో 352 సర్వే నంబర్‌లోని భూమికి సంబంధించి ఏర్పడిన వివాదంపై మంగళవారం వక్ఫ్‌బోర్డు, రెవెన్యూ సిబ్బంది జాయింట్ సర్వే నిర్వహించారు. 352 సర్వే నంబర్‌లోని ఖబ్రస్థాన్ భూమికి సంబంధించి మహమద్ జానిమియా, కొడవండ్ల వెంకన్న మధ్య వివాదం కొనసాగుతోంది. దీనిపై ఇరువర్గాల సమక్షంలో వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ జమీరుద్దీన్, మండల సర్వేయర్ జాటోత్ వెంకన్న జాయింట్ సర్వే నిర్వహించారు. సర్వేను మహబూబాబాద్ ఆర్డీఓ కొమురయ్య, తహసీల్దార్ స్వాతిబిందు పరిశీలించారు.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



నెహ్రూసెంటర్: వీఓఏలకు సంఘీభావం తెలుపుతున్న రేషన్‌డీలర్లు

నెహ్రూసెంటర్: వీఓఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రేషన్‌డీలర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుంభ యాదగిరి, బిర్రు వెంకటనాయణ అన్నారు. వీఓఏల దీక్షకు మంగళవారం మద్దతు తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో డీలర్ల సంఘం నాయకులు గొర్రె వెంకన్న, రామచందర్, శ్రీనివాస్, రమేష్, వీఓఏలు కృష్ణవేణి, పవన్, లలిత, శోభా, అరుణ, రమేష్, శైలజ పాల్గొన్నారు.

గూడూరు: మండల కేంద్రంలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 30 వ రోజుకు చేరుకుంది. వీఓఏలు శ్రీలత, నర్సయ్య, పురుషోత్తం, భారతి, బాలు, లక్ష్మయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

గార్ల: గార్లలో వీఓఏల సమ్మె శిబిరాన్ని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గం జిల్లా నాయకులు గుండా వెంకట్‌రెడ్డి, భూక్యా నాగేశ్వరరావు, తోడేటి శ్రీనుగౌడ్, తదితరులు సందర్శించి తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో వీఓఏలు ఉమ, అనిత, వీరలక్ష్మి, చంద్రకళ, కల్పన, శారద, స్వామి, సురేష్, సైదులు, విజయ్, శ్రీకాంత్, మంగీలాల్ పాల్గొన్నారు.

తప్పిపోయిన తండ్రిని కుమారుడికి అప్పగింత

కొత్తగూడ: తప్పిపోయిన తండ్రిని ఎస్సై నగేష్ మంగళవారం కుమారుడికి అప్పగించారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. పరకాలకు చెందిన ఇనుగాల కొమురయ్య అనే వృద్ధుడు 10రోజుల క్రితం వరంగల్ నుంచి ములుగు జిల్లా కేంద్రం మీదుగా పరకాలకు వెళ్లే బస్సు ఎక్కాడు. పరకాల అనుకుని ములుగులో దిగిపోయాడు. తండ్రి ఇంటికి రాకపోవడంతో కుమారులు పరకాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ములుగులో దిగిన కొమురయ్య డబ్బులు లేక నడుచుకుంటూ కొత్తగూడ మండలం గుండంపల్లి సమీపానికి చేరుకున్నాడు. ఇబ్బందిగా నడుస్తున్న వృద్ధుడిని గమనించిన పొగుళ్లపల్లి ఎంపీటీసీ సభ్యుడు సదయ్య వివరాలు తెలుసుకుని కొత్తగూడ పోలీసులకు అప్పగించాడు. ఈమేరకు ఎస్సై నగేష్ పోలీస్ శాఖ ద్వారా కుమారుడికి సమాచారం అందించి తహసీల్దార్ చందా నరేష్ సమక్షంలో కొమురయ్యను ఆయన కుమారుడు కిషోర్‌కు అప్పగించారు.



తండ్రిని కుమారుడికి అప్పగిస్తున్న ఎస్సై నగేష్

ఆదివాసీ సదస్సును జయప్రదం చేయండి

నెల్లికుదురు: ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న విశాఖపట్టణంలో జరిగే ఆదివాసీ సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమెక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి అలకుంట్ల సాయన్న పిలుపు ఇచ్చారు. ఈమేరకు మంగళవారం ఆదివాసీల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. బిక్షపతి, అశోదయాకు, కృష్ణ పాల్గొన్నారు.

గార్ల: విశాఖపట్నంలో ఈనెల 21 వ తేదీన నిర్వహించే అఖిల భారత ఆదివాసీ సదస్సును జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సక్రు పిలుపునిచ్చారు. ఈమేరకు సదస్సు వాల్‌పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. మంగయ్య, రామకృష్ణ, లక్ష్మినారాయణ, రాంబాబు, అమర్‌సింగ్, ఆనంద్ పాల్గొన్నారు.

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట

నర్సింహులపేట: టీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలకు మంచి ప్రాధన్యత ఇస్తుందని ఎంపీపీ టేకుల సుశీల అన్నారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో సీఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం ఎంపీపీ ప్రారంభించారు. వాలీబాల్ పోటీల్లో ఎంఈఓ బాలికల టీం ప్రథమ స్థానం, ఎంపీపీ బాలికల టీం ద్వితీయ స్థానం సాధించినట్లు ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి తెలిపారు. తహసీల్దార్ వివేక్ పాల్గొన్నారు.

డోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్ఎస్, బిషప్ గ్రౌండ్‌లలో సీఎం కప్ క్రీడా పోటీలు మంగళవారం రెండో రోజు కొనసాగాయి. ఎంపీడీఓ అపర్ణ జెడ్పీహెచ్ఎస్‌లో ఖోఖో పోటీలను పరిశీలించారు.

క్రీడలతో మానసికోల్లాసం

చిన్నగూడూరు: క్రీడలతోనే మానసికోల్లాసం పెంపొందుతుందని స్పెషల్ ఆఫీసర్ విజయ్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన సీఎం కప్ క్రీడా పోటీలను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి అధికారి విజయ్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ శ్యాంసుందర్, ఎంపీఓ యాకయ్య, హెచ్ఎం రెహమాన్, పీఈటీలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సన్మానం

డోర్నకల్: డోర్నకల్ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన కె.శ్రీనివాసరావును, బాధ్యతలు స్వీకరించిన మున్వర్ అలీని మంగళవారం మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోటిలింగం, కౌన్సిలర్లు సురేందర్‌జైన్, హేమచంద్రశేఖర్, అశోక్, శరత్ పాల్గొన్నారు.

ఆలయానికి గ్రానైట్ అందజేత

కేసముద్రం: మండలంలోని బిచ్చానాయక్‌తండా జీపీలో నూతనంగా నిర్మిస్తున్న దుర్గమ్మ ఆలయానికిగాను, గ్రానైట్‌ను అందజేసినట్లు బీఆర్ఎస్ నేత చిలువేరు సమ్మయ్యగౌడ్ మంగళవారం తెలిపారు. ఈ మేరకు సమ్మయ్యగౌడ్‌ను గ్రామస్తులు అభినందించారు. సర్పంచ్ గుగులోతు మంగమ్మ, రాములు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

కేసముద్రం: మండల కేంద్రానికి చెందిన వార్డుసభ్యుడు గుంజపాడుగు రాజశేఖర్‌పై, భౌతికదాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కేసముద్రంటౌన్ మున్నూరుకాపు కుల సంఘం అధ్యక్షుడు తోట మధుసూదన్, టౌన్ మున్నూరుకాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆగె రాము డిమాండ్ చేశారు. మంగళవారం వారు మాట్లాడారు. కార్యక్రమంలో కుల సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాల శివకుమార్, సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల సుధాకర్, అమరేందర్ పాల్గొన్నారు.

తండా సమస్యలు పరిష్కరిస్తాం

కురవి: తండాలో సమస్యలు పరిష్కరించి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించినట్లు కురవి సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నేరడ శివారు ఎల్కచెట్టు తండా జీపీలో పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మాలోత్ రమేష్, వార్డు సభ్యులు వీరన్న, మల్లేష్, ఉప సర్పంచ్ హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశం

నెహ్రూసెంటర్: సీపీఐ పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి మంగళవారం తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో భవిష్యత్ ప్రణాళిక, కార్యచరణపై చర్చించి పోరాటాలకు సిద్ధం కానున్నట్లు విజయ సారథి తెలిపారు.

మినీ మహానాడుకు తరలిన నాయకులు

పెద్దవంగర: వరంగల్ ములుగు రోడ్డులోని సుశీల్ గార్డెన్‌లో తలపెట్టిన మినీ మహానాడు, ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలకు మంగళవారం మండల కేంద్రం నుంచి టీడీపీ నాయకులు తరలివెళ్లారు. టీడీపీ మండల అధ్యక్షుడు బైన భిక్షపతి, తెలుగు యూత్ మండల అధ్యక్షుడు శనిగరం యాకాంబ్రం , యాకయ్య, వీరన్న, అనిల్, సంపత్, శ్రీను, యాకయ్య పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

బయ్యారం: దేశంలో, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని పార్టీ సత్తుపల్లి నియోజకవర్గ ఆర్గనైజింగ్ కోఆర్డినేటర్ వడ్లమూడి సురేష్ అన్నారు. మంగళవారం బయ్యారంలో ఆయన మాట్లాడారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలు విసుగు చెందారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం ఎదురుకాక తప్పదన్నారు. పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారామయ్య పాల్గొన్నారు.

అమరజీవి కామ్రేడ్ మాధవన్న

గూడూరు: మండలంలోని మచ్చర్ల శివారు కొమురంభీంనగర్ కాలనీలో మంగళవారం భూమి కోసం భుక్తి కోసం ఉద్యమించిన అమరజీవి కామ్రేడ్ బోగ శ్రీరాములు (మాధవన్న) వర్ధంతి సభ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఏఐకేఎంఎస్ సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు జోగ రణధీర్ నాయకులు వెంకన్న, శ్రీశైలం, అచ్చన్న, రాజేశ్, గజ్జి లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చిన్నగూడూరు: బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ ఉపేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామస్తులు, రైతులకు బ్యాంక్ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజర్ బాలాజీ, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్, బ్యాంక్ మిత్ర గంధసిరి శ్రీను, సర్పంచ్ మల్లయ్య, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామంలో సీసీఎస్ సీఐ ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘం సభ్యులకు మంగళవారం మహిళా చట్టాలపై, పోలీసులు అమలు చేస్తున్న కార్యక్రమాలపై షీటీం ఎస్సై సునంద అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో వీఓఏ కళావతి, పద్మ, వార్డుసభ్యురాలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


వీఓఏకు పరామర్శ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని నడివాడ గ్రామానికి చెందిన వీఓఏ స్వరూప వడదెబ్బకు గురై ఇంటి వద్ద చికిత్స పొందుతుండగా తోటి వీఓఏలు మంగళవారం స్వరూప ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 2 వేల నగదు, బ్రెడ్లు, పండ్లు అందజేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి, సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, శోభ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాములును ఆదర్శంగా తీసుకోవాలి

తొర్రూరు: దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన ఆదర్శ కమ్యూనిస్టు బోగ శ్రీరాములును అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ప్రజాపంథా ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, నాయకులు పాడ్య బీకు, కుమార్, సోమయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు



పెద్దవంగర: వేసవి కాలం కావడంతో ఎండలు నుంచి ఉపశమనం పొందేందుకు సరదాగా ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఏఎస్సై విజయరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో యువతతో మాట్లాడారు. జీవిత లక్ష్యం , వాటి సాధన తీరు తెన్నులపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏఎస్సై మాట్లాడారు. వేసవి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. యువత క్రీడల్లో రాణించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ శ్రీనివాస్, స్వాతి, యువకులు పాల్గొన్నారు.